కీసరగుట్టలో శ్రావణమాసం పూజలు షురూ..

గర్భాలయంలో స్వామివారికి అభిషేకం చేస్తున్న ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ

కీసర, ఆగస్టు 5: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రావణ మాసం పూజలు ప్రారంభం అయ్యాయి. భక్తులు అధిక సంఖ్యలో కీసరగుట్టకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి గర్భాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని పల్లకీసేవలో ఊరేగింపు తీశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పూడుర్ విలీనం ఉపసంహరించుకోవాలి

అడిషనల్ కలెక్టరేట్ వినతి పత్రం అందజేస్తున్న పూడుర్ గ్రామస్తులు

మేడ్చల్, ఆగస్టు 5: మేడ్చల్ మండలంలోని పూడుర్ గ్రామాన్ని జీహెచ్ఎంసీలో విలీన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని గ్రామస్తులు కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ విజేందర్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూడుర్ ఔటర్ రింగ్ రోడ్డుకు 3.5 కిలోమీటర్లు, మేడ్చల్ మున్సిపాలిటీకి 5 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. గ్రామము ఇంక పూర్తి స్థాయిలో గ్రామీణ నేపథ్యాన్ని కలిగి అంత్యధికులు పేద, మధ్యతరగతి వారే ఉన్నారని తెలిపారు. జీహెచ్ఎంసీలో విలీనం చేస్తే పెరిగే ఆస్తి, ఇతర పన్నులను చెల్లించే పరిస్థితులు లేవన్నారు. ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా విలీనం చేయకుండా గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, అనంతరెడ్డి, కుమార్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు కోల శ్రవంతివెంకటేశ్, సుగుణమ్మ, జ్యోతి శేఖర్, నీరుడి రఘు, పోచయ్య,జనార్దన్‌రెడ్డి, కృష్ణ, కృష్ణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందించాలి



నాగారం బస్తీ దవాఖానలో చైర్మన్ చంద్రారెడ్డికి వైద్య పరీక్షల చేస్తున్న వైద్య సిబ్బంది

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 5: బస్తీ దవాఖానలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సూచించారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు శ్రీనివాస్ నగర్ కాలనీలో ఉన్న బస్తీ దవాఖానను సోమవారం చైర్మన్ పరిశీలించారు. వైద్యులు చైర్మన్‌కు వైద్య పరీక్ష చేశారు. కార్యక్రమంలో కమిషనర్ జి.రాజేందర్‌కుమార్, కౌన్సిలర్లు లావణ్య, వైద్యులు రిషికేష్, నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ నైపుణ్యం పెంపొందించుకోవాలి

మల్కాజిగిరి, ఆగస్టు 5: కంప్యూటర్‌లో వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీభవన్‌లో సీఓడబ్ల్యూఈ-ఇండియా సంస్థద్వారా 30మందికి ఉచిత కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్‌ను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డి సుబ్బారాలు, కార్పొరేటర్‌శ్రవణ్, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ సుమతి, సీఓడబ్ల్యూఈ ప్రెసిడెంట్ చేతన జైన్, కార్యదర్శి కల్పనరావు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగాలి

శామీర్‌పేట, ఆగస్టు 5: మహిళా సాధికారత లక్ష్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో వత్సలాదేవి అన్నారు. మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ క్యాతం కృష్ణమూర్తి జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు మధుకృష్ణ సోమవారం గ్రామ డ్వాక్రా భవనంలో మహిళాలకు 30 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శోభారాణి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో రైతులకు స్వల్పకాలిక రుణాలు

కీసర, ఆగస్టు 5: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు స్వల్పకాలిక రుణాలను అందిస్తున్నామని పీఏసీఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి గల రైతులు మండల ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. వివరాలకు సెల్‌ఫోన్ నెంబర్లు 9010200 35, 8885073400 నంబర్లను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మల్కాజిగిరి, ఆగస్టు 5: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రిమ్సన్ ఎడ్యూకేషన్ సీఈఓ హుసియన్ దోహద్వాల్లా అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ మైఖేల్ స్కూల్‌లో జరిగిన 17స్కూల్స్- ఇంటర్ స్కూల్స్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బాస్కెట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, రాథన్ అబ్రహం, సీవీ సన్ని తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పీర్జాదిగూడ, ఆగస్టు 5: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... చౌదరిగూడ, రామాలయ వీధికి చెందిన ఆంజనేయులు (35) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం తన బైక్‌పై చిలుకానగర్‌లోని బంధువుల ఇంటికి బోనాల పండగకు వెళ్లాడు. తిరిగి రాత్రి ఇంటికి వెళ్తుండగా మేడిపల్లి సీపీఆర్ఐ సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆంజనేయులు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ దవాఖానకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

ఘట్‌కేసర్‌లో యువతి అదృశ్యం

ఎం.ఉమారాణి(ఫైల్)

ఘట్‌కేసర్,ఆగస్టు5: యువతి అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్‌లో ఈనెల 4న జరిగింది.పోలీసుల కథనం ప్రకారం.. ఘట్‌కేసర్‌లోని గాంధీనగర్‌లో నివాసం ఉండే ఎం.ఉమారాణి(19)ఇంట్లో కుటుంబ సభ్యులందరు రాత్రి భోజనం చేసి నిద్రపోగా,ఉదయం లేసే సరికి యువతి కనిపించకపోవడంతో తండ్రి నర్సింహ చుట్టు పక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.యువతి ఇంటినుంచి వెళ్లినప్పుడు బ్లూకలర్ డ్రెస్‌వేసుకొని ఉందని తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘట్‌కేసర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

మేడ్చల్ రూరల్: పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో రోడ్లను శుభ్రం చేస్తున్న స్థానిక నాయకులు



శామీర్‌పేట : తూంకుంట మున్సిపాలిటీలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

- పలు చోట్ల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీలు
- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు
- పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి,లక్ష్మారెడ్డి మేయర్లు, కార్పొరేటర్లు, అధికారులు
- స్వచ్ఛదనం-పచ్చదనం షురూ..

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మున్సిపాలిటీలో పచ్చదనంపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్న చైర్మన్ చంద్రారెడ్డి, కమిషనర్ రాజేందర్‌కుమార్, కౌన్సిలర్లు, అధికారులు

ఘట్‌కేసర్: పోచారంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ అదనపు డైరెక్టర్ శ్యాంసన్

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వజ్రేశ్‌యాదవ్, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, మేయర్ శాంతి

బోడుప్పల్‌లో అవగాహన ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అడిషనల్ డైరెక్టర్ జాన్ శాంసన్,మేయర్ అజయ్‌యాదవ్, కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ స్రవంతికిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు, అధికారులు, విద్యార్థులు

అల్వాల్‌లో మొక్క నాటుతున్న అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



నేరేడ్‌మెట్: దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్, మున్సిపల్ అధికారులు

కీసరలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం

పీర్జాదిగూడ స్వచ్ఛదనం- పచ్చదనం అవగాహన ర్యాలీలో పాల్గొన్న మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు

శామీర్‌పేట, ఆగస్టు 5: స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యతని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం తూంకుంట మున్సిపాలిటీలో ప్రారంభించారు. అనంతరం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడే బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతలు అలవర్చుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వాణివీరారెడ్డి, కమిషనర్ వెంకటగోపాల్, మేనేజర్ శ్రావణ్‌కుమార్, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

● **మల్లాపూర్:** స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు పంపిణీ చేసి ప్రభుత్వ పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత లక్ష్యంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికి ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో హార్టికల్చర్ యూబీడీ మేనేజర్ లోకేష్, శ్రావణి, ఏఎంహెచ్ఓ వెంకటరమణ, ఏఎంసీ శానవాజ్, ఆనంద్, వార్డు ఆఫీసర్ రాజుగౌడ్, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చర్లపల్లి :అంబేద్కర్‌నగర్‌లో మొక్క నాటుతున్న డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీదేవి తదితరులు

కాప్రా: వంపుగూడలో మొక్క నాటుతున్న కార్పొరేటర్ స్వర్ణ రాజు, వార్డు ఆఫీసర్ విజయరాజు

రామంతాపూర్: చిలుకానగర్‌లో పచ్చదనం-స్వచ్ఛదనంలో పాల్గొన్న స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతమ్

అల్వాల్ సర్కిల్ కార్యాలయంలోడీసీ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 5: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి 108 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సైదులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

● **మల్కాజిగిరి:** ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తామని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్‌లలో ప్రజావాణిలో సమస్యలపై స్థానికులు డీసీలకు పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ సెక్షన్‌లపై ఫిర్యాదు పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో డీసీ రాజు, నర్సింగరావు, రాజిరెడ్డి, సుబ్బారావు, రాజేందర్‌రావు దితరులు పాల్గొన్నారు.

● **కాప్రా:** కాప్రాసర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ల నుంచి మొత్తం ఆరు ఫిర్యాదులందాయి. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్‌లో ఓ భవనం సెట్ బ్యాకులు లేకుండా నిర్మిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి ఆస్తిపన్ను అంశంపై ఇరువురు గృహస్తులు పన్ను చెల్లింపును సవరించాలని కోరారు. హెచ్‌బికాలనీ సెకండ్ ఫేజ్‌లోని ఈడబ్ల్యూఎస్ ఏరియాలో రాత్రివేళ విద్యుత్ లైట్లు వెలుగడం లేదనీ, ఇంకా పలు చోట్ల అదనంగా వీధి లైట్లు వేయాలని కోరుతూ కాలనీ అధ్యక్షులు వెంకటాచారి, కోశాధికారి నరేందర్‌రెడ్డి ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. వీధిదీపాలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై మరో రెండు ఫిర్యాదులు ప్రజావాణిలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఏసీపీ గిరిరాజ్, యోగీశ్వర్, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం..

మల్కాజిగిరి, ఆగస్టు 5: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం భరత్‌నగర్‌లోని అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణానికి కార్పొరేటర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజేష్‌యాదవ్, దుర్గేష్, సుధాకర్, మహేందర్, రాణి, లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

రామంతాపూర్,ఆగస్టు : మాజీ ఎమ్మెల్యే,బీజేపీ నాయకులు భేతి సుభాష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు సోమవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు సుభాష్‌రెడ్డి శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీస్సులు అందజేశారు. అనంతరం అభిమానులు కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. స్వామి వారి అనుగ్రహంతో ప్రజా సేవలో మరింత చురుకుగా పాల్గొంటానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

అభిమానులు మధ్య కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి

కీసరను మున్సిపాలిటీగా చేయాలి

కీసర, ఆగస్టు 5: కీసర మండలంలోని ఉన్న గ్రామాలను కలిపి కీసర ను మున్సిపాలిటీ చేయాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. కీసరగుట్టలో సోమవారం మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నేతలతో కలిసి అఖిలపక్షం సమావేశాన్ని నిర్వహించారు. కీసర మండలంలోని ఓఆర్ఆర్ బయట ఉన్న గ్రామాలు కీసర, యాద్గార్‌పల్లి, అంకిరెడ్డిపల్లి, బోగారం, రాంపల్లిదాయర గ్రామాలను కలిపి కీసర మున్సిపాలిటీగా చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పలు పార్టీల నాయకలు వెంకట్‌రెడ్డి, అశోక్, శశికాంత్, సత్యనారాయణ, నారాయణ పాల్గొన్నారు.

పక్క జిల్లాలో గ్రామాలను కలుపొద్దని స్థానికుల నిరసన

ఘట్‌కేసర్,ఆగస్టు5: ఘట్‌కేసర్ మండల పరిధిలోని అవుశాపూర్,అంకుశాపూర్,మాదారం గ్రామాలను సమీప యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలంలో విలీనం చేయనున్నట్లు వస్తున్న వార్తలకు స్థానిక ప్రజలు సోమవారం అంకుశాపురం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో అధికారులను నిలదీసి కార్యక్రమాన్ని బహిష్కరించారు.అంకుశాపూర్ గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించడానికి వచ్చిన డీఎల్‌పీవో సాంబిరెడ్డి,డీపీవో వెంకయ్య, అధికారులు పాల్గొనగా మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు కార్యక్రమాన్ని అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు.తమ గ్రామాలను పక్క జిల్లాలో కలుప కూడదని అధికారులకు వినతి పత్రం అందజేశారు.గ్రామస్తులు ఇచ్చిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు పంపి విషయాన్ని తెలియజేస్తామని అధికారులు వివరణ ఇచ్చారు.

దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌గా ఏ.నాగమణి

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 5: దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి సోమవారం బాధ్యతలను చేపట్టారు. వైస్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మేనేజర్ వెంకటేష్, కౌన్సిలర్లు కమిషనర్‌కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

దివ్యాంగులను ఆదరిద్దాం..

జవహర్‌నగర్, ఆగస్టు 5: దివ్యాంగులను ఆదరించి అక్కున చేర్చుకుందామని జనహిత సేవా మేనేజింగ్ ట్రస్టీ నర్సింహమూర్తి అన్నారు. సోమవారం తిమ్మాయిపల్లిలోని సైలెంట్‌వాల్డ్‌లో జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జానకి జీవన్ మానసిక దివ్యాంగుల ఆశ్రమాన్ని ప్రారంభించారు.అనంతరంముగ్గురు చిన్నారులకు వీల్ చైర్‌లను అందజేశారు. కార్యక్రమంలోట్రస్టుసభ్యులు ఉన్నారు.

తల్లిపాలు పిల్లలకు శ్రేష్టమైనవి

రామంతాపూర్,ఆగస్టు 5: తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమైనయని కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం హబ్సిగూడ వీధినంబర్ 8 గాంధీ గిరిజన బస్తీలో గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పండ్లు, గాజులు అందజేశారు. తల్లులు తమ ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఈకార్యక్రమంలో పలువురు తల్లులు పాల్గొన్నారు.

ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాల్‌నర్సింహ ఎన్నిక

జవహర్‌నగర్, ఆగస్టు 5: ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చిన్నం బాల్ నర్సింహ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రగతినగర్‌లో నూతన కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాల్ నర్సింహ మాట్లాడుతూ ప్రగతినగర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యక్షులు ప్రకాశ్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ లక్ష్మిబాయ్, సభ్యులు యాదయ్య, గణేష్, శివప్రసాద్, కుమార్, వీరభద్రరావు, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్ మెయిన్ రోడ్డులో మంజీరా పైపులైన్ పగిలిపోయింది. పట్టించుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో నీరు ఇలా వృథాగా పోతుంది. పైపులైన్‌కు మరమ్మతు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

PUBLIC NOTICE

It is here by informed that my clients **Mr. D.Prashanth and Mr. D.Pradeep,** S/o. D.Balaraju @ D.Balaiah are the residents and owners of House bearing No. 1-88 (PTIN No.1197014528) together with land admeasuring 240 Sq.yds., situated at Gramakantam, Chengicherla Village, Boduppal Municipality, Medipally Mandal, Medchal-Malkajgiri District having acquired the same vide Registered Gift Deed bearing No. 4357 of 2024, Dated 10-05-2024 from their father Mr. D.Balaraju @ D.Balaiah.

It is further informed that now my clients are intending to avail loan from RBL Bank Ltd. by depositing original title deeds of the above said property and now calling objections, claims, right, lien or title if any over the said property from any person/s or institutions through this public notice.

Further it is informed that, if any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within **07 days** from the date of publication of this notice with relevant documents in support of their claim, as otherwise my client will proceed, treating no claims whatsoever in nature over the said property.

Sd/- K. Ram Ratan Reddy, Advocate
#A 4/B, Ground Floor, Vikrampuri Colony, Secundrabad-500 009, Telangana,
Cell: 9390399911 & 9393099911,
Email: k3r.advocate@gmail.com

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA
O.S.No.: 471 of 2022
Between:
V.Vanaja ... Plaintiff
AND
Smt. E.Chennamma & Others ...Defendants
To
1. Smt. E.Chennamma, W/o. Late E.Ankaiah, Aged 64 years, Occ: Household
2. E.Chandra Babu, S/o. Late E.Ankaiah, Aged 44 years, Occ: Service
3. E.Anand Kumar, S/o. Late E.Ankaiah, Aged 36 years, Occ: Service
4. E.Ravi Kumar, S/o. Late E.Ankaiah, Aged 32 years, Occ: Service, No.1 to 4 are R/o. H.No. 2-1-2/24, Nagole Village, Uppal Mandal, R.R. District.

That the Plaintiff has preferred the Suit for declaration of title and recovery of the possession in respect of suit schedule property against you and others in O.S. No.471/2022. The matter is posted on 22-08-2024 for your appearance and reply, If any. You are hereby directed to appear on that day at 10.30 a.m. before the Hon'ble Court either in person or through Advocate, failing which the matter will be decided exparte.

(BY THE ORDER OF HON'BLE COURT)
Sd/- **D.MANI KUMAR**
Advocate,
G-1, CETS Apartment, Chaitanyapuri, Hyderabad. **Cell: 9848081775**
(COUNSEL FOR THE PLAINTIFF)
24-07-2024
Hyderabad

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA
O.S.No.: 997 of 2022
Between:
S.Kishore ... Plaintiff
AND
Smt. E.Chennamma & Others ...Defendants
To
1. Smt. E.Chennamma, W/o. Late E.Ankaiah, Aged 64 years, Occ: Household
2. E.Chandra Babu, S/o. Late E.Ankaiah, Aged 44 years, Occ: Service
3. E.Anand Kumar, S/o. Late E.Ankaiah, Aged 36 years, Occ: Service
4. E.Ravi Kumar, S/o. Late E.Ankaiah, Aged 32 years, Occ: Service, No.1 to 4 are R/o. H.No. 2-1-2/24, Nagole Village, Uppal Mandal, R.R. District.

That the Plaintiff has preferred the Suit for declaration of title and recovery of the possession in respect of suit schedule property against you and others in O.S. No.997/2022. The matter is posted on 22-08-2024 for your appearance and reply, If any. You are hereby directed to appear on that day at 10.30 a.m. before the Hon'ble Court either in person or through Advocate, failing which the matter will be decided exparte.

(BY THE ORDER OF HON'BLE COURT)
Sd/- **D.MANI KUMAR**
Advocate,
G-1, CETS Apartment, Chaitanyapuri, Hyderabad. **Cell: 9848081775**
(COUNSEL FOR THE PLAINTIFF)
24-07-2024
Hyderabad.